Date: November 10, 2026

To
Listing Compliance Department
M/s. BSE Limited
Phiroze Jeejeebhoy Towers
Dalal Street
Mumbai- 400001
Scrip Code: 532850

Listing Compliance Department
M/s. National Stock Exchange of India Limited
Exchange Plaza, 5th Floor, Plot No. C/1, G Block,
Bandra Kurla Complex, Bandra (E),
Mumbai 400 051
Scrip Symbol: MICEL

Dear Sir/Madam,

Sub: Newspaper Advertisement of Publication of unaudited (Standalone & Consolidated) Financial Results for the Quarter and Half year ended September 30, 2026.

Please find enclosed copies of the newspaper advertisement published by the Company in the newspapers, i.e., Business Standard (English) and Teluguprabha (Regional), on Tuesday, November 10, 2026, regarding the publication of the unaudited (standalone & consolidated) financial results of the Company for the quarter and half year ended September 30, 2026.

Kindly take the intimation on record.

Thanking you,

Yours truly,
For MIC Electronics Limited

LAKSHMI SOWJANYA ALLA
Digitally signed by LAKSHMI SOWJANYA ALLA
Date: 2026.11.10 12:15:04 +05'30'

MIC Electronics Limited Hyd

Lakshmi Sowjanya Alla
Company Secretary & Compliance Officer

Encl: A/a.

పీసీసీ మీడియా విభాగంలో

నూతన జోష్

16 మంది ప్యానలిస్టులు.. 49 మంది అధికార ప్రతినిధులు

మీడియా చీఫ్ కో ఆర్డినేటర్‌గా శ్రీకాంత్ యాదవ్

ప్రస్తుత అధికార ప్రతినిధులకు సీనియర్ హోదా

హైదరాబాద్, నవంబర్ 9 (తెలుగుప్రభ) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) మీడియా విభాగాన్ని పునర్వ్యవస్థీకరిస్తూ పార్టీ నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా 16 మంది మీడియా ప్యానలిస్టులు, 49 మంది అధికార ప్రతినిధులతో పాటు మీడియా కో ఆర్డినేటర్లను నియమించింది. టీపీసీసీ మీడియా, పబ్లిసిటీ విభాగం చైర్మన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ మీడియా, పబ్లిసిటీ విభాగం చైర్మన్ పవన్ ఖేరా ఆదేశాల మేరకు నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు. కొత్త నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికార ప్రతినిధులుగా ఉన్న వారందరికీ సీనియర్ అధికార ప్రతినిధులుగా పదోన్నతి కల్పించారు.

16 మందికి ప్యానలిస్టుల బాధ్యతలు

పార్టీ తరఫున ప్రెస్ బ్రీఫింగ్‌లు, టీవీ చర్చల్లో పాల్గొనేందుకు 16 మందిని మీడియా ప్యానలిస్టులుగా నియమించారు. వీరిలో ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి దయాకర్, వేముల వీరేశం, బీర్ల ఐలయ్య, రాంచంద్రనాయక్, బల్మూరి వెంకట్ ఉన్నారు. ఎమ్మెల్యేలు డాక్టర్ సి.వంశీకృష్ణ, టి.రామ్మోహన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.ఎస్.రాజ్‌ఠాకూర్, మేడిపల్లి సత్యం, కుచకుళ్ల రాజేశ్‌రెడ్డికి అవకాశం కల్పించారు. మాజీ విప్ అనిల్ ఈరవత్రి, మాజీ చైర్మన్ టి.బెల్లయ్య నాయక్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ చరణ్ కౌశిక్ యాదవ్ కూడా ఈ జాబితాలో ఉన్నారు.

మీడియా చీఫ్ కో ఆర్డినేటర్‌గా కె.శ్రీకాంత్ యాదవ్, మీడియా కన్వీనర్‌గా దామోదర్ అవేలిని నియమించారు. తుమ్మల పద్మ, మొగిలి సత్యారెడ్డికి మీడియా కో ఆర్డినేటర్ల బాధ్యతలు అప్పగించారు. పార్టీ విధానాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, రాజకీయ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 49 మందిని అధికార ప్రతినిధులుగా నియమించారు. ఈ జాబితాలో గడ్డల హైమావతి, సుంకరి మల్లేశ్‌గౌడ్, దివ్యవాణి, బి.ఎన్. రెడ్డి, గజ్జి భాస్కర్ యాదవ్, అనీతా జక్కని, బోయ నగేశ్, కోట్ల శ్రీనివాస్, నంగి దేవేందర్‌రెడ్డి, బెక్కం వేణుగోపాల్‌రెడ్డి తదితరులకు చోటు కల్పించారు. తుమ్మల సందీప్ భూషణ్, రచనా రెడ్డి, పి. జగన్‌మోహన్‌రెడ్డి, నిరంజన్ యాదవ్, శివ సేవాలాల్ రాథోడ్, మహమ్మద్ ఫయాజ్ కూడా అధికార ప్రతినిధులుగా నియమితులయ్యారు. తాజా నియామకాలతో పార్టీ మీడియా కార్యకలాపాల నిర్వహణకు కొత్త బృందాన్ని ఏర్పాటు చేసినట్లయింది.

వరంగల్ ఆర్జేడీగా వెంకట నరసమ్మ

అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు

హైదరాబాద్, నవంబర్ 9 (తెలుగుప్రభ): వరంగల్ పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా (ఆర్జేడీ) బి. వెంకట నరసమ్మకు ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఆర్జేడీగా నియమితులైన ఈ. విజయలక్ష్మి సెలవుపై వెళ్లి.. కొత్త పోస్టులో బాధ్యతలు స్వీకరించలేదు. దీంతో పరిపాలనా సౌలభ్యం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వెంకట నరసమ్మ నియామకం తక్షణమే అమల్లోకి రానుందని ఉత్తర్వులో పేర్కొన్నారు.

విద్యుత్ లైన్ల తనిఖీకి డ్రోన్లు

టీజీఎస్పీడీసీఎల్‌లో అధికారులకు డ్రోన్ పైలట్ శిక్షణ

1,050 కి.మీ. మేర

11 కేవీ లైన్ల పరిశీలన

31 వేల స్తంభాలు, 900 ట్రాన్స్‌ఫార్మర్ల తనిఖీ

విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా చర్యలు



హైదరాబాద్, నవంబర్ 9(తెలుగుప్రభ): విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత ఆధునికంగా తీర్చిదిద్దడం, విద్యుత్ అంతరాయాలను తగ్గించడం, ముందస్తు నిర్వహణను బలోపేతం చేయడం, సిబ్బంది భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా టీజీ ఎస్పీడీసీఎల్ డ్రోన్ టెక్నాలజీ వినియోగానికి ప్రాధాన్యత ఇస్తోంది. సీఎండీ జితేష్ వి. పాటిల్ మార్గదర్శకత్వంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా వినియోగించేందుకు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఆపరేషన్స్, ప్రాజెక్ట్స్ అండ్ ఐటీ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల సామర్థ్య నిర్మాణ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం కళ్యాణ్ నగర్‌లోని ఎస్ సీఏడీఏ (పర్యవేక్షణ నియంత్రణ అండ్ సమాచార సేకరణ వ్యవస్థ) కార్యాలయంలో ప్రత్యేక డ్రోన్ పైలట్ శిక్షణ సెషన్ నిర్వహించారు. ఈ శిక్షణలో 35 మందికి పైగా ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. టీజీ ఎస్పీడీసీఎల్ ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద డ్రోన్ సాంకేతికతను వినియోగించి విద్యుత్ మౌలిక సదుపాయాల తనిఖీలు నిర్వహిం చింది. ఇందులో భాగంగా సుమారు 1,050 కిలోమీటర్ల మేర 11 కేవీ విద్యుత్ లైన్ల పరిధిలో 31,000 స్తంభాలను, 86 కిలోమీటర్ల మేర 33 కేవీ విద్యుత్ లైన్ల పరిధిలో 2,400 స్తంభాలను డ్రోన్ల ద్వారా పరిశీలించింది. అదేవిధంగా 900 డిస్ట్రిబ్యూ షన్ ట్రాన్స్‌ఫార్మర్లను థర్మోగ్రాఫిక్ సాంకేతికతతో తనిఖీ చేసింది. ఈ తనిఖీల ద్వారా విద్యుత్ స్తంభా లు, ఇన్సులేటర్లు, జంపర్లు, కనెక్షన్లు, ఇతర విద్యుత్ పరికరాల పరిస్థితిని పరిశీలించడంతో పాటు నిర్వహణ అవసరాలను ముందుగానే గుర్తించే అవకాశం ఏర్పడుతోంది. డ్రోన్లలో అమర్చిన హై–రిజల్యూషన్ కెమెరాలు, థర్మల్ ఇమేజింగ్ సాంకేతికత ద్వారా విద్యుత్ లైన్లలోని లోపాలు, దెబ్బతిన్న ఇన్సులేటర్లు, వదులుగా ఉన్న కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్లలో అధిక ఉష్ణోగ్రతలు, హాట్‌స్పాట్‌లను గుర్తించవచ్చు. సంప్రదాయ తనిఖీ విధానాలతో పోలిస్తే తక్కువ సమయంలో విస్తృతమైన విద్యుత్ నెట్‌వర్క్‌ను పరిశీలించే అవకాశం ఉండటంతో నిర్వహణ పనులను మరింత వేగంగా చేపట్టవచ్చు. ముఖ్యంగా బ్రేక్‌డౌన్లు సంభవించిన తర్వాత స్పందించడమే కాకుండా, వాటికి కారణమయ్యే లోపాలను ముందుగానే గుర్తించి నివారించే ప్రివెంటివ్ మెయింటెనెన్స్ విధానానికి ఈ సాంకేతికత దోహదపడుతుంది.

జనగణన షెడ్యూల్ ఖరారు

జనవరి 10 నుంచి 24 వరకు ఆన్‌లైన్‌లో వివరాల నమోదు

జనవరి 25 నుంచి ఇంటింటి సర్వే

మార్చి 1 నుంచి 5 వరకు వివరాల సవరణకు అవకాశం

ఉత్తర్వులు విడుదల చేసిన సాధారణ పరిపాలన శాఖ




హైదరాబాద్, నవంబర్ 9 (తెలుగుప్రభ): దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన–2027 లో భాగంగా తెలంగాణలో రెండో విడత జనాభా లెక్కింపు నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ సోమవారం జీఓ నంబర్ 155ను జారీ చేసిం ది. కేంద్ర రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం అక్టోబర్ 30న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగా ఈ ఉత్తర్వులను రాష్ట్ర గెజిట్‌లో పునఃప్రచురించింది. జనాభా లెక్కింపులో భాగంగా పౌరులు జనవరి 10 నుంచి 24వ తేదీ వరకు తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారు. ఈ ప్రక్రియలో మిగిలిపో యిన వివరాల నమోదు, సవరణల కోసం మార్చి 1 నుంచి 5వ తేదీ వరకు ప్రత్యేక అవకాశం కల్పిం చారు. 2027 మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలను జనగణనకు ప్రామాణిక తేదీగా నిర్ణయి ంచారు. ఈసారి డిజిటల్ విధానంలో జనాభా లెక్కింపును పకడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఎలాంటి అంతరా యాలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో సన్నద్ధం కావాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులకు స్పష్టం చేసింది. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించింది.

శాంతిభద్రతల పరిరక్షణ కోసమే

పట్నం నరేందర్‌రెడ్డి అరెస్ట్

టీజీఎల్‌డీఏ చైర్మన్ చరణ్ కౌశిక్ యాదవ్



హైదరాబాద్, నవంబర్ 9 (తెలుగుప్రభ): బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అరెస్ట్ రాజకీయ కక్షసాధింపు చర్య కాదని, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు చట్ట ప్రకారం తీసుకున్న ముందస్తు చర్య మాత్రమేనని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధికార ప్రతినిధి, టీజీఎల్‌డీఏ చైర్మన్ చరణ్ కౌశిక్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ అరెస్ట్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. సోమవారం కౌశిక్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అయినా, ప్రజాప్రతినిధి అయినా చట్టానికి ఎవరూ అతీతులు కారన్నారు. క్షేత్రస్థాయిలో ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా, ప్రాంతీయంగా శాంతిభద్రతలను కాపాడటం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతని తెలిపారు. అంత్యక్రియలు, ఇతర విషాదకర సంఘటనలను రాజకీయాలకు వాడుకుంటూ లబ్ధి పొందాలని బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనాలు పొందాలనే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.

కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే కరవు

సీఎం రేవంత్ కక్ష సాధింపు వైఖరి

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి ధ్వజం



హైదరాబాద్, నవంబర్ 9 (తెలుగుప్రభ): కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కక్ష సాధింపు వైఖరి వల్లే రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే డి. సుధీర్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కన్నెపల్లి, మేడిగడ్డ బ్యారేజీల వద్ద నీటి లభ్యత ఉన్నప్పటికీ ప్రభుత్వం నీటిని ఎత్తిపోసుకోకుండా వృథాగా దిగువకు వదిలేసిందని విమర్శించారు. నీటిని ఎత్తిపోసేందుకు 80 నుంచి 120 రోజుల అవకాశం ఉన్నా వినియోగించుకోలేదన్నారు. ఎన్‌డీఎస్ఏ నివేదికలోనూ కన్నెపల్లి నుంచి నీటిని ఎత్తుకునే అవకాశం ఉందని పేర్కొన్నట్లు తెలిపారు. దేవాదుల, సీతారామ, పట్టిసీమ ప్రాజెక్టుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నప్పుడు కాళేశ్వరం విషయంలో సాకులు చెప్పడం ఏమిటని సుధీర్‌రెడ్డి ప్రశ్నించారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య తలెత్తితే ప్రజలే ప్రభుత్వానికి సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ పదేళ్ల పాలనలో కరువు మండలాలు ప్రకటించాల్సిన పరిస్థితి రాలేదని, ప్రస్తుతం రాష్ట్రంలో కరువు నెలకొందని ఆరోపించారు. గతంలో 24 గంటల విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, దేవాదుల ద్వారా సాగునీరు అందించామని పేర్కొన్నారు. దేవాదుల ద్వారా నీరు అందుతున్నప్పుడు పాలకుర్తిని కరువు మండలంగా ఎందుకు ప్రకటించారని ప్రశ్నించారు. మేడిగడ్డ మరమ్మతులను మూడు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. కరువు మండలాలను ప్రకటించి రైతులకు ఆర్థిక సాయం అందించాలని, సాగునీటిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

క్రీమీలేయర్‌పై పదేళ్ల

అన్యాయాలను సరిదిద్దాలి

ఉద్యోగ నియామకాల్లో 70 వేల మంది అవకాశాలు కోల్పోయారు

ప్రధాని మోడీకి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లేఖ



హైదరాబాద్, నవంబర్ 9 (తెలుగుప్రభ): బీసీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, అదే సమయంలో 2015 నుంచి అమలైన నిబంధనల వల్ల బీసీలకు జరిగిన అన్యాయాన్ని కూడా సరిదిద్దాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరారు. ఈ మేరకు సోమవారం ఆయనకు లేఖ రాశారు. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, వ్యవసాయ ఆదాయంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు, కార్పొరేషన్లలో పనిచేసే ఉద్యోగుల జీతాలను క్రీమీలేయర్ ఆదాయంలో పరిగణించరాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని కృష్ణయ్య పేర్కొన్నారు. అయితే 2015 నుంచి అమలవుతున్న నిబంధనల కారణంగా ఏటా 20 నుంచి 30 మంది బీసీలు ఐఏఎస్, ఐపీఎస్ నియామకాల్లో అవకాశాలు కోల్పోతున్నారని తెలిపారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే, బ్యాంకింగ్ నియామకాల్లో ఇప్పటివరకు సుమారు 70 వేల మంది బీసీలకు ఉద్యోగాలు దక్కకుండా అన్యాయం జరిగిందని ఆరోపించారు. గత నియామకాల్లో జరిగిన నష్టాన్ని సమీక్షించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలు, ఎన్‌సీసీ తదితర వర్గాలకు వర్తించని క్రీమీలేయర్ నిబంధనను బీసీలకు మాత్రమే ఎందుకు అమలు చేస్తున్నారని కృష్ణయ్య ప్రశ్నించారు. మండల్ కమిషన్‌తో పాటు ఇప్పటివరకు నియమించిన 280 బీసీ కమిషన్లు కూడా క్రిమిలేయర్ విధించాలని సిఫారసు చేయలేదని పేర్కొంటూ, బీసీ రిజర్వేషన్ల నుంచి ఈ నిబంధనను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ బిల్లు ప్రవేశ పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జనాభా నిష్పత్తికి అనుగుణంగా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచా లని కృష్ణయ్య కోరారు.

జీవో రద్దుపై అధికారిక ప్రకటన చేయాలి

జీవో 641 రద్దయ్యే వరకు ప్రజా ఉద్యమం ఆగదు

మంత్రి పొంగులేటి ప్రకటనపై సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక జేఏసీ స్పష్టం



హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 9 (తెలుగుప్రభ): రంగారెడ్డి జిల్లా సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయబోమంటూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని, అయితే మాటలతో కాకుండా జీవో 641 రద్దుపై ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేయాలని సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. జీవో రద్దయ్యే వరకు ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు జేఏసీ చైర్మన్ రాంబల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, కోఆర్డినేటర్ తిరుమలయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా పోరాటాల ఒత్తిడితోనే మంత్రి ఈ ప్రకటన చేయాల్సి వచ్చిందని, ఇది ఉద్యమం సాధించిన నైతిక విజయమని పేర్కొన్నారు. గతంలోనూ ప్రజాప్రతినిధులు డంపింగ్ యార్డు రానివ్వబోమని హామీలు ఇచ్చినప్పటికీ, ఆ తర్వాత అధికారికంగా జీవో జారీ అయిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. అందుకే మరోసారి హామీలను నమ్మి ఉద్యమాన్ని విరమించుకునే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. మంత్రి ప్రకటనతో ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కలిగినప్పటికీ, జీవో రద్దుపై స్పష్టత వచ్చే వరకు అనుమానాలు తొలగిపోవని పేర్కొన్నారు. జీవో 641ను రద్దు చేయిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని జేఏసీ నాయకులు కోరారు. ప్రజా ఉద్యమాల ద్వారానే హక్కులు సాధించుకోగలమని, సిద్దాపూర్ ఉద్యమం కూడా అధికారిక జీవో రద్దుతోనే లక్ష్యాన్ని చేరుకుంటుందని స్పష్టం చేశారు. ప్రకటనను జేఏసీ సలహాదారు అబ్దుల్ రబ్ జామి, చైర్మన్ రాంబల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, కోఆర్డినేటర్ తిరుమలయ్య, కో–కన్వీనర్లు అర్జునప్ప, రవీంద్రనాథ్, నాయకులు రాజేందర్ రెడ్డి, శ్రీధరాచారి తదితరులు విడుదల చేశారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం
భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫోన్ నెం: 08743-232428

ఈ-ప్రాక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

ఆర్.సి.నెం. ఎ2/846/2026 తేది: 07.11.2026

శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం, భద్రాచలంనకు తేది 01.12.2026 నుండి తేది 31.11.2027 వరకు 1 సం॥ర కాలమునకు (1) ఔట్ సోర్సింగ్ పద్ధతిపై అవసరమైన ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది, (2) శానిటేషన్ నిర్వహణ సిబ్బంది సరఫరా చేయుటకు గాను మరియు వైకుంఠ ఏకాదశీ ఉత్సవములు – 2026-27 సందర్భముగా వాల్‌పోస్టర్లు, ఆహ్వానపత్రికలు, సెక్టార్ టిక్కెట్లు మొ॥వి ముద్రించుటకు గాను అనుభవం కలిగిన సంస్థల నుండి ఈ-ప్రాక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. ఇ-ప్రాక్యూర్‌మెంట్ షెడ్యూల్ తేది 11.11.2026 ఉదయం గం॥ 11.00 నుండి తేది 26.11.2026, ఉదయం గం॥ 11.00 ల వరకు దాఖలు చేసుకొనవచ్చును. టెక్నికల్ బిడ్ తెరచు తేది 26.11.2026, ఉదయం గం॥ 11.30 లకు. ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది 26.11.2026న మధ్యాహ్నం గం॥ 12.00 లకు. ఇతర వివరములకు https://tender.telangana.gov.in మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.

సం/- కె. దామోదర్ రావు, కార్యనిర్వహణాధికారి

R.O.No.13384-PP/CL/ADVT/2026-27, Date:09.11.2026

స్వచ్ఛమైన గాలితో షుగర్‌కు చెక్

ప్రీ డయాబెటిస్ బాధితులకు ఎయిర్ ఫిల్టర్లతో మేలు

నిద్రలో కాలుష్య కణాలు తగ్గితే షుగర్ హెచ్చుతగ్గులకు అడ్డుకట్ట

ఉదయం అల్పాహారం తర్వాత గ్లూకోజ్ పెరుగుదల తగ్గింపు

న్యూయార్క్ యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి



న్యూఢిల్లీ, నవంబర్ 9 (తెలుగుప్రభ) : స్వచ్ఛమైన గాలి ప్రీ డయాబెటిస్ బాధితుల్లో రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణకు దోహదపడుతుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ముఖ్యంగా నిద్రించే సమయంలో హెచ్‌ఈపీఏ (హై ఎఫిషియెన్సీ పార్టిక్యులేట్ ఎయిర్) ఫిల్టర్లతో కూడిన ఎయిర్ ప్యూరిఫైయర్లను ఉపయోగించడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయుల్లో ఆకస్మిక హెచ్చుతగ్గులు తగ్గుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. అమెరికన్ హార్ట్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం.. పడకగదిలో స్వచ్ఛమైన గాలి ఉండటం వల్ల ఉదయం అల్పాహారం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా నియంత్రించొచ్చు. అమెరికాలోని న్యూయార్క్ యూనివర్సిటీ పరిశోధకులు ప్రీ దయాబెటిస్ ఉన్న 150 మం దికి పైగా పురుషులు, మహిళలపై ఈ అధ్యయనం నిర్వ హించారు. ప్రీ డయాబెటిస్ బాధితుల్లో సాధారణ స్థాయి కంటే రక్తంలో గ్లూకోజ్ ఎక్కువగా ఉంటుంది. ఇది భవిష్యత్తులో మధు మేహం, గుండె జబ్బుల ముప్పును పెంచుతుంది. రోజంతా రక్తంలో చక్కెర స్థాయిల్లో తీవ్ర హెచ్చుతగ్గులు చోటుచేసుకోవడం కూడా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

36 శాతం తగ్గిన కాలుష్య కణాలు

అధ్యయనంలో పాల్గొన్నవారిలో సగం మందికి నెలపాటు పడకగదిలో నిజమైన ఎయిర్ ఫిల్టర్లను ఏర్పాటు చేశారు. మిగిలిన వారికి గాలిని శుద్ధి చేయని నకిలీ ఫిల్టర్లను అమర్చారు. నిజమైన ఫిల్టర్ల వినియోగంతో గాలిలోని సూక్ష్మ కాలుష్య కణాలు 36 శాతం తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. అనంతరం పాల్గొన్నవారికి రక్తంలో చక్కెర స్థాయిలను నిరంతరం కొలిచే చిన్న సెన్సర్లను అమర్చి ఫలితాలను విశ్లేషించారు. ఫిల్టర్ల వినియోగానికి ముందు వారం రోజులపాటు, 4 వారాల వినియోగం తర్వాత మరోసారి గ్లూకోజ్ స్థాయిలను పరిశీలించారు. స్వచ్ఛమైన గాలిని పీల్చినవారిలో రోజువారీ చక్కెర స్థాయుల్లో హెచ్చుతగ్గులు తగ్గడంతో పాటు, ఉదయం అల్పాహారం తర్వాత గ్లూకోజ్ ఒక్కసారిగా పెరగడం కూడా తగ్గినట్లు తేలింది. హెచ్‌ఈపీఏ ఫిల్టర్లు 0.3 మైక్రాన్ల పరిమాణంలోని గాలిలో ఉండే కణాల్లో 99 శాతానికి పైగా తొలగించగలవని పరిశోధకులు తెలిపారు.

గుండె, జీవక్రియ ఆరోగ్యానికీ మేలు

ఇంట్లో, ముఖ్యంగా పడకగదిలో స్వచ్ఛమైన గాలిని అందుబాటులో ఉంచడం ప్రీ దయాబెటిస్ బాధితులకు ప్రయోజనకరమని అధ్యయన ప్రధాన రచయిత, కార్డియాలజిస్ట్ షరైన్ ఎల్.విట్‌కాప్ పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, వైద్యులు సూచించిన మందులతో పాటు హెచ్‌ఈపీఏ ఫిల్టర్ల వినియోగం గుండె, జీవక్రియ ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతుందని తెలిపారు. గాలి కాలుష్యం ఊపిరితిత్తుల ఆరోగ్యానికే కాకుండా గుండె, జీవక్రియలపైనా ప్రభావం చూపుతుందని సీనియర్ పరిశోధకుడు జోనాథన్ న్యూమన్ వివరించారు. ఇంటి లోపలి గాలి నాణ్యతను కూడా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పరిగణించాలని సూచించారు.

MIC Electronics Limited

CIN: L31909TG1988PLC008652

Regd. Off: Plot No. 192/B, Phase-II, IDA, Cherlapally, Rangareddi, Hyderabad, Telangana - 500051.
Ph: +91 40 27122222 | Website: www.mic.co.in | Email id: cs@mic.co.in

సెప్టెంబర్ 30, 2026తో ముగిసిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సర కాలానికి ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం
(రూ.లక్షలలో)

స్టాండ్అలోన్							కన్సాలిడేటెడ్				
ముగిసిన 3 నెలలు 30.09.2026 ఆడిట్ చేయనివి	ముగిసిన గత 3 నెలలు 30.06.2026 ఆడిట్ చేయనివి	ముగిసిన గత 6 నెలలు 30.09.2026 ఆడిట్ చేయనివి	ముగిసిన గత 6 నెలలు 30.09.2025 ఆడిట్ చేయనివి	ముగిసిన ముందు గణాంక సంవత్సరం 31.03.2026 ఆడిట్ చేసినవి	క్ర. సం	వివరములు	ముగిసిన 3 నెలలు 30.09.2026 ఆడిట్ చేయనివి	ముగిసిన గత 3 నెలలు 30.06.2026 ఆడిట్ చేయనివి	ముగిసిన గత 6 నెలలు 30.09.2026 ఆడిట్ చేయనివి	ముగిసిన గత 6 నెలలు 30.09.2025 ఆడిట్ చేయనివి	ముగిసిన ముందు గణాంక సంవత్సరం 31.03.2026 ఆడిట్ చేసినవి
2505.64	1250.52	3756.16	2452.12	8844.02	1	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	9147.12	4393.53	13540.65	5016.97	19168.53
364.78	175.41	540.19	388.33	1620.69	2	నికర లాభం /(నష్టం) కాలానికి (పన్ను, మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు ముందు)	460.25	213.20	673.45	383.50	1667.98
364.78	175.41	540.19	388.33	1620.69	3	నికర లాభం /(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత)	460.25	213.20	673.45	383.50	1667.98
364.78	175.41	540.19	388.33	(1310.65)	4	నికర లాభం /(నష్టం) కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత)	460.25	213.20	673.45	383.50	(1263.36)
364.78	175.41	540.19	388.33	(1325.46)	5	మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (లాభం/(నష్టం) కాలానికి (పన్ను తరువాత మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది)	460.25	213.20	673.45	383.50	(1278.17)
5957.70	4820.23	5957.70	4820.23	4820.23	6	ఈక్విటీ వాటా మూలధనం	5957.70	4820.23	5957.70	4820.23	4820.23
-	-	38952.75	17729.59	16015.81	7	ఇతర ఈక్విటీ (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)	-	-	40158.07	18023.11	16801.50
					8	ప్రతి వాటా ఆర్జనలు (రూ. 2/- ఒక్కొక్కటి) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు)					
0.12	0.07	0.18	0.16	(0.55)		బేసిక్ :	0.15	0.09	0.23	0.16	(0.53)
0.12	0.07	0.18	0.16	(0.55)		డైల్యూటెడ్ :	0.15	0.09	0.23	0.16	(0.53)

సూచనలు: పైన తెల్పినవి నవంబర్ 7, 2026న జరిగిన వారి సంబంధిత సమావేశముల వద్ద డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడిన మరియు ఆడిట్ కమిటీచే సమీక్షించబడిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సర ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా మరియు అవి సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలు అనగా బిఎస్ఇ & ఎన్ఎస్ఇతో దాఖలు చేయబడినవి. త్రైమాసిక మరియు అర్ధ సంవత్సర ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.mic.co.in వద్ద కూడా అందుబాటులో ఉన్నవి. వీటిని దిగువ ఇవ్వబడిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పొందవచ్చును.

Place : Hyderabad
Date : 07.11.2026

By order of the Board
For **MIC Electronics Limited**
Sd/-
Kaushik Yalamanchili
Managing Director
DIN: 07334243

PUBLIC NOTICE

The public in general is herby informed that my clients have entered into an Agreement of Sale dated 06-11-2026 with M/s. Sri Balaji Construction Company, having its office at 603/4, Upper Sixth floor, Block 1, White House, Begumpet, Hyderabad, represented by its Managing Partners Sri Manoj Kumar Agarwal to purchase the schedule property for consideration.

My Clients state that they have paid the advance consideration and they are proposing to get the sale deed executed by paying the balance consideration.

Hence, any person/persons/banks/financial Institution having any claim or objection over the said property shall, within 7 days from the date of publication, inform the undersigned in writing of their objects/claims, failing which my clients will proceed to get the Sale Deed executed and no claims or objections will be entertained thereafter.

SCHEDULE OF PROPERTY

Commercial units no 112 & 113 on first floor in the commercial complex known as 'FORTUNE 9' in survey no 2,3,13,13/1,13/2,14 situated at Somajiguda, Ameerpet, Mandal, Hyderabad, Telangana.

Sd/-
Meera Vishwakarma
120, Mahadev Nivas, Brindavan Colony, Military Dairy Farm Road, Tirumulgerry, Secunderabad-500015
Phone No 9849548993

NIWAS HOUSING FINANCE LIMITED

(Formerly, Niwas Housing Finance Private Limited)

Regd. Office: - A1, 6th Floor, Trade Star, Andheri Kurla Road, J B Nagar, Andheri (E), Mumbai – 400059.

NIWAS HOUSING FINANCE

POSSESSION NOTICE [Rule 8 (1) and (2)]

Whereas, The Authorized Officer of the Secured Creditor mentioned herein, under the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest (Act), 2002 and in exercise of powers conferred under Section 13(12) read with (Rule 3) of the Security Interest (Enforcement) Rules, 2002 issued a demand notice calling upon the borrower(s) to repay the amount mentioned in the notice **within 60 days** from-the date of receipt of the said notice.

The borrower(s) having failed to repay the amount, notice is hereby given to the borrower(s) and the public in general that the undersigned being the Authorized Officer of **NHFL** has taken possession of the property described herein below in exercise of powers conferred on him under sub-section (4) of section 13 of Act read with rule 8 of the Security Interest Enforcement) Rules, 2002 on the date mentioned against each property.

The borrower's attention is invited to provisions of sub-section (8) of section 13 of the Act, in respect of time available, to redeem the secured assets.

The borrower(s) in particular and the public in general is hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of the **NHFL** for the amount mentioned below and interest and other charges thereon.

	Loan Account Number	Borrower(s) & Property Details	Amount & Date of Demand Notice	Date of Possession	Possession Status
1	LNGUN0HL-11240050181	1.GANGAVARAPU MADHUBABU (BORROWER) 2.GANGAVARAPU CHITTEMMA (CO-BORROWER)	Rs. 1,81,753/- (Rupees One Lakh EightyOne Thousand Seven Hundred FiftyThree Only) DATE: 11-Aug-2026	06-Nov-2026	SYMBOLIC POSSESSION
	PROPERTY BEARING :- PROPERTY SITUATED551 OF PEDAKAKANI, DOOR NO.4-545, ASSMT.NO.3076, AMBEDKAR COLONY, PEDAKAKANI VILLAGE PANCHAYATH AND MANDAL, GUNTUR DISTRICT.,PINCODE.522509. EAST : GANGAVARAPU SARATH, SOUTH : ROAD, WEST : THALLURI KRISHNA RAO, NORTH :GANGAVARAPU MALLESWARA RAO, WITHIN THE SAID BOUNDARIES AN EXTENT OF 48.4 SQ YDS. OF SITE ALL EASEMENT RIGHTS.				

Date: 10-11-2026
Place: Guntur

Sd/- Authorized Officer
NIWAS HOUSING FINANCE LIMITED

NIWAS HOUSING FINANCE LIMITED

(Formerly, Niwas Housing Finance Private Limited)

Regd. Office: - A1, 6th Floor, Trade Star, Andheri Kurla Road, J B Nagar, Andheri (E), Mumbai – 400059.

NIWAS HOUSING FINANCE

POSSESSION NOTICE [Rule 8 (1) and (2)]

Whereas, The Authorized Officer of the Secured Creditor mentioned herein, under the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest (Act), 2002 and in exercise of powers conferred under Section 13(12) read with (Rule 3) of the Security Interest (Enforcement) Rules, 2002 issued a demand notice calling upon the borrower(s) to repay the amount mentioned in the notice **within 60 days** from-the date of receipt of the said notice.

The borrower(s) having failed to repay the amount, notice is hereby given to the borrower(s) and the public in general that the undersigned being the Authorized Officer of **NHFL** has taken possession of the property described herein below in exercise of powers conferred on him under sub-section (4) of section 13 of Act read with rule 8 of the Security Interest Enforcement) Rules, 2002 on the date mentioned against each property.

The borrower's attention is invited to provisions of sub-section (8) of section 13 of the Act, in respect of time available, to redeem the secured assets.

The borrower(s) in particular and the public in general is hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of the **NHFL** for the amount mentioned below and interest and other charges thereon.

	Loan Account Number	Borrower(s) & Property Details	Amount & Date of Demand Notice	Date of Possession	Possession Status
1	LNPROLAP-02230029632	1.ANCHALA VENKATA SUBBARAYUDU (BORROWER) 2.ANCHALA KANTHAMMA (CO-BORROWER)	Rs. 5,28,519/- (Rupees Five Lakh TwentyEight Thousand Five Hundred Nineteen Only) DATE: 17-Aug-2026	05-Nov-2026	SYMBOLIC POSSESSION
	PROPERTY BEARING :- ALL THAT THE S.NO:139 WARD-4 K KOTHA[PALLI VILLAGE & GRAMAPANCHAYATHI MUDDANUR MANDAL CUDDAPAH, -516380, ADMEASURING 204.02 SQUARE YARDS OR 1836.18 SFT, SITUATED AT K KOTHAPALLI VILLAGE AND GRAMA PANCHAYAT MUDDANUR MANDAL, CADDAPAH DIST, A P STATE, D.NO. 4-104, RCC BUILDING 519.66 SQFT, NORTH SIDE SLAKES ROOF 369.21 SQFT. AND EAST SIDE SLAKES ROOF 186.84 SQFT. NORTH BY RASTA, SOUTH BY HOUSE OF SOMA MARIYAMMA, EAST BY HOUSE OF CHITRALA MANOHAR, WEST BY : RASTA				
2	LNPRO0HL-03230030798	1.GAJULA PRASAD (BORROWER) 2.GAJULA SUGUNAMMA (CO-BORROWER)	Rs. 9,13,461/- (Rupees Nine Lakh Thirteen Thousand Four Hundred SixtyOne Only) DATE: 17-Aug-2026	05-Nov-2026	SYMBOLIC POSSESSION
	PROPERTY BEARING :- ALL THAT THE S.NO:127 KALAMALA GRAMA POLAM KALAMALLA GRAMA PANCHAYATHI, YERRAGUNTLA MANDAL, CUDDAPAH, -516310, ADMEASURING 245 SQUARE YARDS OR 2205 SFT, SITUATED AT KALAMALLA VILLAGE AND GRAMA PANCHAYAT YERRAGUNTLA MANDAL, CADDAPAH DIST, A P STATE NORTH BY: SITE OF GAJULA SUGUNAMMA, SOUTH BY: SITE OF GAJULA SUGUNAMMA, EAST BY: RASTA, WEST BY : HOUSE OF DOSAKAYALA VENKATEHU				
3	LNPRO0HL-03240041346	1.BOMMALATA VEERA BRAHMAIAH ACHARI (BORROWER) 2.VEERA BHADRAIAH BOMMALATA (CO-BORROWER) 3.BOMMALATA PEDDA VEERAIAH ACHARI (CO-BORROWER) 4.BOMMALATA LAKSHMI DEVI (CO-BORROWER)	Rs. 11,65,201/- (Rupees Eleven Lakh SixtyFive Thousand Two Hundred One Only) DATE: 17-Aug-2026	05-Nov-2026	SYMBOLIC POSSESSION
	PROPERTY BEARING :- ALL THAT THE S NO; 345/1, SUNNAPURALLA GRAMA PANCHAYATH, JAMMALAMADUGU MANDAL, CUDDAPAH-516434,ADMEASURING 164.99 SQUARE YARDS OR 1484.9 SFT SITUATE OLD HNO.2/23, NEW H NO-2-101 SUNNAPURALLA PALLE, CUDDAPAH DISTRICT-516434 AP STATE. NORTH BY: SITEOF UPPALURU VENKATESWARLU, SOUTH BY: SITE OF UPPALURU VENKATESWARLU , EAST BY: RASTHA, WEST BY: SITE OF UPPALURU VENKATESWARLU				
4	LNPRO0HL-05240043925	1.SRIPATHI KUMARI (BORROWER) 2.SRIPATHI SUDHAKAR (CO-BORROWER)	Rs. 6,54,152/- (Rupees Six Lakh FiftyFour Thousand One Hundred FiftyTwo Only) DATE: 17-Aug-2026	04-Nov-2026	SYMBOLIC POSSESSION
